www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

వైసిపి అక్రమాలను అణచివేద్దాం

జగ్గంపేట ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు

జగ్గంపేట సభకు హాజరైన జనం, (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు)

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, జగ్గంపేట

వైసిపి అక్రమాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అణచివేద్దామని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎటువంటి హామీలను అమలు చేయబోతున్నామో వివరించారు.

ఇక్కడి ప్రజల ఉత్సాహం, స్పందన చూస్తుంటే గెలవబోయేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. వైసిపి రాక్షస పాలనకు కోవూరి లక్ష్మి ఘటన నిదర్శనమన్నారు. వైసిపి హయాంలో దోపిడీ పాలన సాగించి, విధ్వంసం సృష్టించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే ఉంటుందని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా మేనిఫెస్టో తయారు చేశామని స్పష్టం చేశారు. మహిళలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మాటిచ్చారు. ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.4 వేలు పెన్షన్ పెంచి ఇంటి వద్దకే పంపిణీ చేస్తామన్నారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. సినిమా నటులను జగన్ ఇంటికి పిలిపించుకుని అగౌరపరిచారన్నారు. సజ్జల లాంటి ఎందుకు పనికిరాని వ్యక్తి, ఎంఎల్ఎ కూడా కాని వ్యక్తి చిరంజీవిని విమర్శించడం తగదన్నారు. ఒక దళితున్ని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గులు ఈ వైసీపీ నాయకులు అని అన్నారు. పవన్ కళ్యాణ్‌పై, ఆయన వైవాహిక జీవితంపైనా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి సరికాదన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి మాఫియాను ఎపి నుంచి తరిమేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతానన్నారు. అందుకే తొలి విడతలో సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చామన్నారు. మహా శక్తి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండానే ఈ లబ్ధి ఉంటుందని హామీ ఇచ్చారు. యువగళంలో భాగంగా నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాతల్ని ఆదుకునే కార్యక్రమంలో భాగంగా సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు.కొరత లేకుండా సాగునీటిని అందించి వ్యవసాయానికి భరోసా కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి రెండు లేదా మూడు సెంట్లు స్థలాన్ని ఉచితంగానే ఇస్తామన్నారు.టిడ్కో ఇళ్లను పూర్తిగా ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంటు కూటమి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ ను, అనుభవం ఉన్న జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూని గెలిపించుకోవాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గ అభివద్ధి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. మెరుగైన వైద్యం, విద్య సౌకర్యాలు కల్పనకు కషి చేస్తానన్నారు. ఈ సభలో జడ్‌పి మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

595 మార్కులు సాధించిన ఈషితను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

'పది'లో బాలికలదే పైచేయి

- 4వ స్థానంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ
- 21వ స్థానంలో 'తూర్పు' 22వ స్థానంలో కాకినాడ
- సత్తా చాటిన సర్కారు పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా బాలికలే పైచేయి సాధించారు. బాలికలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 84.75 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా 83.84 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యధికంగా 90.29 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. 83.2శాతం ఉత్తీర్ణతో తూర్పు గోదావరి జిల్లా 21వ స్థానంలో 83,09 ఉత్తీర్ణతా శాతంతో కాకినాడ జిల్లా 22వ స్థానంలో నిలిచాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పదోతరగతి ఫలితాల్లో ఒకటి రెండు స్థానాల్లో ఉండే తూర్పుగోదావరి జిల్లా విభజన

సత్తా చాటిన సర్కారు పాఠశాలల విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని పినపోతు ఈషిత 600 మార్కులకు 595 మార్కులు సాధించించి విజయఢంగా ఎగురువేసింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం కెవి.మూర్తి, ఉపాధ్యాయ బృందం ఈషితను ఆమె స్వగృహం వద్ద ఘనంగా సన్మానించారు. ఈషితకు స్టేట్ లెవెల్ ర్యాంక్ రావొచ్చని తల్లి తండ్రులు, టీచర్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈషిత తల్లిదండ్రులు పినపోతు రామకృష్ణ, శ్రీదేవి మాట్లాడుతూ ఈషిత మొదటి నుంచి చదువులో ఫస్ట్ ప్లేస్ లో ఉండేదన్నారు. ఇప్పుడు అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే జగ్గంపే ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు బాకూరి జ్యోతిక దేవి, అపురూప రమ్యలు 592 మార్కులు సాధించి సత్తా చాటారు.

కార్టూ'నిజం'



ఘనంగా నన్నయ ఫౌండేషన్ డే

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫౌండేషన్ డే వేడుకలను సోమవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఫౌండేషన్ డే సందర్భంగా విక్షిత్ భారత్ థీమ్ కార్యక్రమాలను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. ఉదయం శ్రీరాపర్తి రామ ఇన్సిట్యూట్ ఆఫ్ కానవరం వారి ఆరోగ్యవంతమైన జీవనంలో యోగ పాత్రను వివరించి యోగాసనాలు వేయించారు. అనంతరం వికసిత్ భారత్ థీమ్ ఓరియెంటెడ్ డ్యాన్స్, మైమ్, స్కిట్స్‌లను విద్యార్థులు ప్రదర్శించారు. మధ్యాహ్నం వర్క్ షాప్ లో రిటైర్డ్ ఛీఫ్ సైంటిస్ట్ సిఎస్ఐఆర్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ డాక్టర్ జి.భగవాన్ నారాయణ రీసెర్చ్ మెథడాలజీ పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సాయంత్రం ఫౌండేషన్ డే ప్రోగ్రామ్స్ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా వీసీ పద్మరాజు 2లో..

కాంగ్రెస్ పార్టీ అమలాపురం ఎంపీ అభ్యర్థిగా జంగా గౌతమ్

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జంగా గౌతమ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. 2014లో అమలాపురం కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎగా అభ్యర్థిగా గౌతమ్ పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అనంతరం 2019లో ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గౌతమ్ పోటీ చేశారు. తిరిగి 2024 ఎన్నికల్లో ఎంపీ స్థానానికి పోటీలో ఉన్నారు. ప్రస్తుతం గౌతమ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠం	కనిష్ఠం
కాకినాడ	39	25
రాజమహేంద్రవరం	42	25
అమలాపురం	36	26
తుని	37	25
సామర్లకోట	40	26
మండపేట	41	25
పిఠాపురం	40	26
కొత్తపేట	41	25

నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న చిర్ల జగ్గిరెడ్డి

కొత్తపేట నుంచి చిర్ల నామినేషన్

కొత్తపేట : సోమవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివివి.సత్యనారాయణ వైసిపి అభ్యర్థింగా సిట్టింగ్ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, ఆయన సతీమణి లావణ్య నామినేషన్లు వేశారు. వారి వెంట అమలాపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థి రాపాక వరప్రసాద్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను దాకలు చేస్తున్న వాసంశెట్టి

వాసంశెట్టి నామినేషన్

రామచంద్రపురం : రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి నుంచి వాసంశెట్టి సుభాష్, అదే పార్టీ నుంచి వాసంశెట్టి లక్ష్మీసునీత, స్వతంత్ర అభ్యర్థులుగా ఎర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు, గుత్తుల జై సూర్యం ద్రనాథ్ బాబుజీ నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకూ 9 మంది అభ్యర్థులు 13 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలో పలు గ్రామాలకు చెందిన వాలంటీర్లు రాజీనామాలు అందించారని ఎంపిడిఒ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉప్పాడ గ్రామం నుంచి ఐదుగురు, ఎండపల్లి నుంచి ఇద్దరు, నాగులపల్లి నుంచి ఒకరు, ఇసుకపల్లి ఎనిమిది మంది మొత్తం 18 మంది రాజీనామా పత్రాలు అందించినట్లు చెప్పారు.

23న దాట్ల సుబ్బరాజు నామినేషన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గం అభ్యర్థిగా మంగళవారం నామినేషన్‌ను దాఖలు వేయనున్నట్లు దాట్ల సుబ్బరాజు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మంగళవారం ఉదయం 8:45 నిమిషాలకు మురమళ్ళ టిడిపి కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా ముమ్మిడివరం వెళ్లి 11: 45 నిమిషాలకు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

జనసేనలో పలువురి చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తూర్పు పాకల గ్రామంలో మాజీ ఎంపిపి పాఠంశెట్టి రాఘవ, మాజీ సర్పంచ్ పాటశెట్టి పల్లారావు ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వీరికి వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పాల్గొన్నారు.

9 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - చాగల్లు

దారవరం సచివాలయం పరిధిలోని 9 మంది వాలంటీర్లు వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. మండలంలో 274 మందికి ఇప్పటి వరకూ 50 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.

ఉండ్రాజవరం టాపర్స్‌గా గాయత్రి, ప్రవల్లిక

ఉండ్రాజవరం : మండలంలో అధిక శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ సిహెచ్ సక్సేనారాజు తెలిపారు. శశి స్కూలుకు చెందిన హెచ్.గాయత్రి, సూర్యారావుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.ప్రవల్లిక 572 మార్కులు సాధించి మండలంలో టాపర్‌లుగా నిలిచారు. మండలంలో మొత్తం 88 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు.

మొదటి స్థానంలో మహిధర్, మల్లీశ్వరి

చాగల్లు : పదో తరగతి ఫలితాల్లో శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్‌కుచెందిన ఆర్.మహిధర్, బ్రాహ్మణ గూడెం శ్రీ భారతి హైస్కూల్‌కు చెందిన వి.తేజమల్లీశ్వరి 576 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారని ఎంఇఒలు వి.ఖాదర్‌బాబు, సిహెచ్.సుభాకర్ తెలిపారు. అలాగే ఊనగట్ల జడి ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.నిధిప్రియ 575 మార్కులు సాధించిందని తెలిపారు. మొత్తంగా 75 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు.

గురుకులం విద్యార్థికి 571 మార్కులు

గోకవరం : భూపతిపాలెం ఎపిఆర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఉంగరాల రాజేష్ 571 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచాడని, అదే పాఠశాలకు చెందిన జి.మణికంఠదుర్గ 568 మార్కులు సాధించారని ఎఇఒలు బి.గైరమ్మ, ఎం.సింహరాజుదొర తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ బి.రవి, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో మెరిసిన పేద విద్యార్థిని

కడియం : నిరుపేద కుటుంబానికి చెందిన ఆ విద్యార్థిని పది ఫలితాల్లో మెరిసి అందరికీ ఆదర్శంగా నిలిచింది. మండలంలోని మాధవరాయుడు పాలెం గ్రామ శివారు చైతన్య నగర్‌కు చెందిన తాండ్ర హేమ కడియం జడ్‌పిహెచ్‌లో పదోతరగతి చదివింది. 578 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండంలో 779 మందికి 654 మంది విద్యార్థులు పాసయ్యారు.

త్రివిక్రమ్‌కు 575 మార్కులు

దేవరపల్లి : మండలంలో భాష్యం స్కూల్ విద్యార్థి అంబటి రేవంత్ 594 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో, శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన సింగలూరి తేజ 592 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎఎస్ఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లికి చెందిన విద్యార్థి మిరియాల త్రివిక్రమ్ 575 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలిచాడు. ఎంఇఒలు ఎం.తిరుమలదాసు, కెఆర్ఎస్.అప్పారావు అతన్ని అభినందించారు.

పది పరీక్షల్లో భాష్యం ముందంజ

నల్లజర్ల : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని భాష్యం జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిఎన్.సత్యనారాయణ తెలిపారు. 32 మంది విద్యార్థులు హాజరుకాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వేద వర్షిణి 588, మనోజ్ ఆలపాటి 571, భార్గవ్ నాయుడు 567 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారన్నారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, ప్రిన్సిపల్ జివై.రాజు, చాంప్స్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాలు విద్యార్థులను అభినందించారు.

గోపాలపురంలో 81.2 శాతం ఉత్తీర్ణత

గోపాలపురం : పదో తరగతి పరీక్ష ఫలితాలో గోపాలపురం మండలంలో 81. 2 శాతం ఉత్తీర్ణత సాధించామని ఎంఇఒ జి.శ్రీనివాసరావు, మహేశ్వరరావు తెలిపారు. దొండపూడిలో సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఎం.సాయిలక్ష్మి 581 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. వేలచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని పి.కార్తిక 579 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, కొవ్వూరుపాడు జడ్‌పిహెచ్ విద్యార్థి జి.వాసు లక్ష్మణ 568 మార్కులు సాధించారన్నారు. డిస్టెన్స్‌లో 195 విద్యార్థులకు 26 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిని చినట్లు 13 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

సంఘమిత్రలో నూరుశాతం ఉత్తీర్ణత

నల్లజర్ల : పది ఫలితాల్లో దూబచర్లకు చెందిన కంకిపాటి మనోజ్‌కుమార్ 571 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడని సంఘమిత్ర స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ మరియు టెలి నటులు మొల్లేటి బాలాజీ, సర్పంచ్ తాడిగడప బాలయ్య ఉపసర్పంచ్ కాసాని బాలగంగాధర్ , గ్రామ సెక్రటరీ బి.రత్నం, లైయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

'శ్రద్ధా స్మార్ట్ స్కూల్' ప్రభంజనం

అభినందిస్తున్న కరస్పాండెంట్

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం ప్రకాశంనగర్‌లో 19 ఏళ్లుగా పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ.. అంకిత భావంతో విద్యను అందిస్తున్న శ్రద్ధా స్మార్ట్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో దుమ్ము లేపారని కరస్పాండెంట్ బి.అంజనీకుమార్, ప్రిన్సిపల్ బి.లావణ్య తెలిపారు. 583 మార్కులతో సిహెచ్ లాస్య శ్రీసాయి మొదటి స్థానంలో నిలవగా 574 మార్కులతో వై.సంధ్యారాణి రెండో స్థానంలోనూ, 569 మార్కులతో ఎ.నిహారిక తృతీయ స్థానంలోనూ నిలిచారన్నారు. బాలుర విభాగంలో ఎం.రామ్ నరేన్ 564 మార్కులు సాధించాడన్నారు. తల్లితండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితోనే ఇంతటి మెరుగైన ఫలితాలు సాధించామని వెల్లడిరచారు. భవిష్యత్తు రోజుల్లో కూడా తమకు ఇదే విధమైన సహకారం అందించాలని వారు కోరారు.

కానూరు హైస్కూల్ విద్యార్థి మండల ఫస్ట్

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో కానూరు జడ్‌పిహెచ్ విద్యార్థిని హనమంతు వైష్ణవి 556 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిందని ఎంఇఒలు బి.స్వరూప్, షేక్ నూర్జాన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 543 మందికి 374 మంది, ప్రయివేటు పాఠశాలల్లో 297 మందికి 284 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేదు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

వేసవికాలంలో మండల ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేదని ఎంపిడిఒ నారాయణ తెలిపారు. సోమవారం మండల కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులపల్లి రక్షిత మంచినీటి పథకంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో వేసవికి సరిపడా నీరు నిల్వ ఉందని, మండల ప్రజలకు తాగునీరు అందించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు.

జయహో బిసి కార్యక్రమం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని ఇంజరం కళ్యాణ మండపంలో 10వ క్లస్టర్ పరిధిలోని 6 గ్రామ పంచాయతీల కు సంబంధించి వాడ్రేవు వీరబాబు అధ్యక్షతన సోమవారం జయహో బిసి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గుత్తుల సాయి, అత్తిలి బాబురావు, టేకుముడి లక్ష్మణరావు, చీకట్ల నాగేశ్వరరావు, కట్ట త్రిమూర్తులు, వాసంశెట్టి శ్రీనివాస్, పొన్నమండ రామలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా పొలేకుర్రు, గోవలంక గ్రామాల నుంచి పలువురు టిడిపిలో చేరారు.

ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమని, కావున ప్రతీ ఒక్క ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని న్యాయవాది యనమల రామం పిలుపునిచ్చారు. బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఒక ఆయుధం వంటిదని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని అన్నారు. విద్యావంతులే ఓటు వేయడానికి ఆసక్తి చూపడం లేదని ఇది తగదని రామం తెలిపారు.

భార్యతో కలిసి నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న భరత్

అట్టహాసంగా భరత్ నామినేషన్

ప్రజాశక్తి - రాజమహేంద్రరం

అట్టహాసంగా, కోలాహలంగా రాజమండ్రి సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ సోమవారం నామినేషన్ వేశారు. సోమవారం ఉదయం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ నుండి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, నగర వాసులు, అభిమానులతో ర్యాలీగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ఎంపీ భరత్ బయలుదేరారు. ఎంపీ భరత్, ఆయన సతీమణి మోనా, భరత్ మాతృమూర్తి ప్రసూన తదితరులతో కలిసి నామినేషన్ పత్రాలను ఆర్ఒకు అందించారు. మార్గాని సురేష్ ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. అలాగే చదరం కుమారస్వామి బలపరుస్తూ మరొక నామినేషన్ పత్రాన్ని ఎంపీ భరత్ ఆర్వో దినేష్ కుమార్‌కు అందజేశారు.

'పది'లో బాలికలదే పైచేయి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఫలితాల్లో తలకిందులైంది. తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాలో యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నా మెరుగైన ఫలితాలను సాధించడంలో విఫలమైంది.

మే 24 నుంచి సప్లిమెంటరీ

అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకూ జరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు రీకౌంటింగ్, రీ-వేరిఫికేషన్ ఫలితాల కోసం వేచి చూడకుండా ఈనెల 30 లోగా ఆలస్య రుసుము లేకుండా, మే 1 నుంచి 23 తేదీ వరకు ఆలస్య రుసుముతో రూ.50 పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో మార్కుల మెమోలు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

ఘనంగా నన్నయ ఫౌండేషన్ డే

(మొదటి పేజీ నుంచి)

హాజరై జ్యోతిప్రజ్వలన చేసి నన్నయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఆవిర్భావానికి కృషి చేసిన మహనీయలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విశ్వవిద్యాలయం 18వ వసంతంలోనికి అడుగుపెట్టింద న్నారు. ఇప్పటివరకు విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేసిన పూర్వ ఉపకులపతులకు ధన్యవాదాలు తెలిపారు. తాను వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఏడాది కాలంలో రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో భవన, రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. పిఎం.ఉషా నుంచి రూ.20 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ఖేలో ఇండియాలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మణాలు జరుగుతున్నాయన్నారు. ప్రముఖ సంస్థలతో ఎంఒయులు కుదుర్చుకున్నామని తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడారు.

క్రైం వార్తలు

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒక వివాహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన జక్కంశెట్టి వరలక్ష్మికి ఇద్దరు అమ్మాయిలు. చిన్న కూతురు దివ్య కుమారిని 0 ఏళ్ల క్రితం తన అన్న కొడుక్కి ఇచ్చి వివాహం చేశారు. దివ్య కుమారి అనారోగ్యంగా ఉండడంతో ఈ నెల 16న తాడిపూడి పుట్టింటికి వచ్చింది. తల్లి వరలక్ష్మి ఎప్పటిలాగే ఆదివారం ఉదయం కూలిపని వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చేసరికి చిన్న కూతురు దివ్య లేకపోయేసరికి బంధువులు ఇంటి వద్ద చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు

దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి ఆత్రేయపురం

పాత కక్షలను పురస్కరించుకుని ఒక వ్యక్తిని కొట్టి గాయపరిచిన వ్యక్తికి కొత్తపేట జెఎఫ్‌సిఎ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన తొర్లపాటి రాజేంద్ర అదే గ్రామానికి చెందిన తాడేపల్లి సురేష్‌ను పాత కక్షలతో కొట్టి గాయపరచడంతో బలమైన గాయాలయ్యాయి. సురేష్ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. రాజేంద్రను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

మండపేటలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఇఇ వై.విజయానంద్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం పట్టణ పరిధిలో పలు చోట్ల చెట్టు కొమ్మలు తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నందున పవర్ కట్ చేస్తున్నామని చెప్పారు. నేలటూరు రోడ్డులోని పార్వతి నగర్, ధర్మగుండం చెరువు, రావులపేట, నాయళ్లగుడి వీధి, వల్లూరి వారి వీధి, డొక్కా సీతమ్మ కళ్యాణ మండపం వీధులతో పాటు పలు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెదపళ్ల నుంచి జగ్గిరెడ్డి ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి కొత్తపేట అభ్యర్థిగా చిర్ల జగ్గిరెడ్డి నామినేషన్ వేసిన తర్వాత తన ప్రచారం ముందుగా పెదపళ్ళ గ్రామాన్ని ఎంచుకొని సోమవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల, గ్రామ ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను జగ్గిరెడ్డి కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర భవిష్యత్

ప్రజాశక్తి - గోపాలపురం

దేశ, రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సాధ్యమని గోపాలపురం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలో చెరుకుమిల్లి, వెంకటాయపాలెం, చిట్యాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు మారాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలి సంతకం చేస్తామని తెలిపారు. ఆయన వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్‌బాబు, మండల అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు, వెలగ రామకృష్ణ, విళ్లూరి రమేష్, కాకర్ల హరిబాబు, కౌలురి రతన్‌రాజు, పిట్టా రామారావు, బాబాజీరావు, చిన్నబ్బాయి, సూరిబాబు పాల్గొన్నారు.

అధిక ధరలతో సామాన్యునిపై భారం : టిడిపి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వైసిపి ప్రభుత్వం ధరల భారం మోపి సామాన్యుని నడ్డి విరిచిందని టిడిపి అమలాపురం అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం మండలం సాకుర్రులో పెచ్చేటి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం నలుగురు ఉన్న కుటుంబంలో రోజూ ఉపయోగించే నిత్యావసరాలపై ధరల భారం సంవత్సరానికి రూ.96 వేలు అని చెప్పారు. విద్యుత్, ఇంటి పన్నుల భారం ఇవన్నీ కలిసి జగన్ ఇచ్చే పథకాల నుండి వచ్చే దానికంటే నాలుగు రెట్లు అదనంగా దోచుకుంటోందన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇంటికీ లోన్ కూడా ఇవ్వలేదని, ఉన్నత చదువుల కోసం ఇచ్చే విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసిన ఘనత ఈ జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమల సునీత, అధికారి జయ వెంకటలక్ష్మి, మాకిరెడ్డి వివిఎస్ఎస్ పూర్ణిమ, వేగిరాజు ప్రమీల, గెల్లా మీనాకుమారి, పేరూరి విజయలక్ష్మి, యనమదల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

సౌకర్యాల కోసం వినతి

ఆత్రేయపురం : వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణకు గ్రామస్తులు యాత్రికుల అవస్థలపై వినతిపత్రాలు అందించారు. లక్షల్లో వస్తున్న యాత్రికులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలమవుతున్నారని తెలిపారు. స్త్రీలకు సరిపడా టాయిలెట్స్ లేక నానా ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారని చెప్పారు. యాత్రికులు కూర్చునేందుకు నిలువ నీడ లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు.

కపిలేశ్వరపురంలో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత పంటల బీమా పథకంలో భాగంగా రైతు కొత్తపల్లి భాస్కరరావు వ్యవసాయ క్షేత్రంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పు విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరానికి 48 నుంచి 50 బస్తాల చొప్పున దిగుబడి వస్తుందని అధికారులు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఒ కెవిఎన్.రమేష్ కుమార్, ఎంపిడిఒ విడి.భవాని, పంట బీమా ఏజెంట్ జి.నాగేంద్రరావు, రైతులు కొత్తపల్లి భాస్కరరావు, అరిగెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట దిగుబడిపై అంచనా వేస్తున్న అధికారులు

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

తాగునీటి సమస్య నివారించాలి

ప్రజాశక్తి-కడియం

మండలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మండలంలోని వేమగిరి, కడియంలంక గ్రామాల్లోని పలు సచివాలయాలను సందర్శించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున విధిగా పాటించాలని, సచివాలయ సిబ్బంది అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎవరైనావిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మంచినీటి సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పంచాయితీ 15 ఆర్థిక సంఘం నిధులతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

గోదావరిలో విహరించిన వెంకటేశ్వర స్వామి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి వారి తీర్థ కల్యాణ మహోత్సవం సందర్భంగా ఐదో రోజు ఆలయ ప్రాంగణమంతా యాత్రికులతో కిక్కిరిసింది. స్వామివారికి ఉదయం నుంచి పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వెంకటేశ్వర స్వామివారిని ఊరేగింపుగా గౌతమి గోదావరి నది పుష్కర్ ఘాట్‌కు తీసుకెళ్లారు. హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విహరించారు. మిరిమిట్లు గొలిపే బాణసంచా నడుమ స్వామి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భరతనాట్యం, కూచిపూడి, సన్నాయి మేళం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులను అలరించాయి. ఈ సందర్భంగా స్వామివారి పుష్కర ఘాట్ గోవింద నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి వేడుకలో పక్షుల ఫీడర్ల పంపిణీ

ప్రజాశక్తి- కడియం

ప్రస్తుత కాంక్రీట్ కీకారణ్యంలో పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా చెట్లు నరికివేతకు గురి అవుతున్నాయి. పక్షుల మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. అవి నివాసం ఉండాలనికి గూడు, తినడానికి తిండి లేక అల్లాడిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో నూతన వధూవరులు తమ వివాహ వేడుకలకు వచ్చిన బంధుమిత్రులకు పక్షుల ఆహారం తీసుకోవడానికి అవసరమైన బర్డ్ ఫీడర్‌లను బహుమతులుగా అందజేసే అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకెళ్తే కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన ఈడుపుగంటి భూపయ్య చౌదరి తమ కుమార్తె రోహిణి, రాజేష్ ల వివాహం సందర్భంగా ఈ అరుదైన కానుకలను అందజేశారు. పిచ్చుకలు, పావురాలు, చిలుకలు వంటివి ఆహారం తీసుకోవడానికి అనువుగా ఒక ప్లాస్టిక్ పరికరంతో పాటు, వెదురు బొంగు పరికరాలను కూడా బహుమతిగా అందించారు. ఇవి ఇంటి ఆవరణలోనూ పోర్టుకోలకు వేలాడదీసి ఆహారం పెడితే పక్షులు వాటి వద్దకు చేరి సందడి చేస్తాయి. ఆయన తన పెద్ద కుమార్తె వివాహ వేడుకలోనూ ఇలాగే మొక్కలు అందించారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 339/2023
మరియు **A.S. 38/2023**

Between:
కొండపల్లి వెంకట రాజారావు (Died) మరియు ఇతరులు ...పిటీషనర్స్ / అప్పిలెంట్స్
మరియు
కొండపల్లి వెంకట రత్నమాల మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

టు: 10వ రెస్పాండెంట్ :
బొత్స శ్రీనివాసరావు, S/o. వీరబాబు,
వయస్సు 28 సం॥లు, డో.నెం. 2-63,
ఇందుగుపల్లి గ్రామం, కోటనందూరు మండలం.

నోటీసు

పై అప్పీలు మరియు పిటీషన్‌లో అప్పిలెంట్స్ మీ మీద దాఖలు చేసుకున్న అప్పీలు మరియు ఇంజక్షన్ పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల అప్పీలు మరియు పిటీషన్ **ది. 08-05-2024వ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్ మరియు అప్పీలులో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై అప్పీలు మరియు పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు)

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.22-04-2024 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 43/2023
E.P. No. 95/2017
O.S. No. 94/2016

Between:
గంధం మురళీకృష్ణ *-పిటీషనర్/ DHR*
AND
కొప్పినీడి భూలక్ష్మిదేవి @ భూలక్ష్మి *-రెస్పాండెంట్/ JDR*

To:
కొప్పినీడి భూలక్ష్మిదేవి @ భూలక్ష్మి, W/o. రామకృష్ణ, వయస్సు 40 సంవత్సరాలు, గృహిణి, డోర్ నెం. 11-79, వాటర్ ట్యాంక్ వీధి, ఆలమూరు గ్రామం & మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఎ.పి., *-రెస్పాండెంట్/ JDR*

పై నెంబర్ కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **దివి. 06-05-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా హాజరై పై కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకి హాజరు కాని పక్షంలో పై కేసులో మీకు వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

చల్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.20-4-24 సెల్:9030314955

Section 50, 55, 146, 151 CPC నోటీసు
మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 107/2024 in
E.P. No. 39/2023
E.A. No. 388/2023
O.S. No. 205/2020

Between:
1. తాళాబత్తుల శాంతిప్రకాష్ కుమార్ (died) *-DHR*
2. తాళాబత్తుల మణికుమారి *-పిటీషనర్/ Proposed Party*

AND
గంధం రాజు *-రెస్పాండెంట్/ JDR*

To:
గంధం రాజు, S/o. వీరన్న, 44 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 2-3-6, ఆదియాంధ్రపేట, కొత్తూరు, రామచంద్రపురం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం JCJC. *-రెస్పాండెంట్/ JDR*

పై నెంబరు పిటీషన్‌కు సంబంధించి పిటీషనర్/ Proposed Party తనను DHR కు వారసురాలిగా add చేయించమని పిటిషన్ దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లో మీరు నోటీసులు తీసుకొనకుండా కావాలని Evade చేయుచూ కాలయాపన చేయుచున్నారు.

దీనికి సంబంధించి మీ యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 30-04-2024 వాయిదాగా అయి వున్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, లేని యెడల మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
ఎస్.రామ్మూర్తి
పిటిషనర్/ Proposed Party తరపు
అడ్వకేట్స్, రామచంద్రపురం

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

గురుకుల పాశాల విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారని ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.గంగాభవాని తెలిపారు. మండలంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాటశాల విద్యార్థినులు సోమవారం వెలువడిన పది పలితాల్లో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారని ప్రిన్సిపల్ గంగాభవాని తెలిపారు. పాఠశాలకు చెందిన 78 మంది పరీక్షలకు హాజరు కాగా నూరు శాతం విజయం సాధించారని, కె,.సుపర్ని 584 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, వై.అమృత 571 మార్కులతో ద్వితీయ స్థానంలో, కె.జాస్మిన్ 561 మార్కులతో తృతీయ స్థానంలో 36 మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు.

గోడిలో 93 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం గోడిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలురు పాఠశాల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. 46 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా పొలమూరి అభిషేక్ 537 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలబడగా, ద్వితీయ స్థానంలో గోలి గౌతమ్ 532 మార్కులు, తృతీయ స్థాయిలో జంగా పిఎన్ మూర్తి 527, జనిపల్లి ప్రేమ్ కుమార్ 527, లంకే స్వామి 527 మార్కులు సాధించారు. 43 మంది విద్యార్థులకు గాను 37 మంది ప్రథమ స్థాయిలోనూ, ఐదుగురు విద్యార్థులు ద్వితీయ స్థాయిలోనూ, ఒక్కరు తృతీయ స్థాయిలో ఉత్తీర్ణులయ్యాలని ప్రిన్సిపాల్ నక్కా శ్రీనివాస్ తెలిపారు.

కపిలేశ్వరపురంలో 97 శాతం ఉత్తీర్ణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 97 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేటు పాఠశాలలకు గాను 387మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 375 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 12 మంది విద్యార్థులు ఫెయిలైనట్టు ఎంఇఒ కె.తాతారావు తెలిపారు. మండల స్థాయిలో కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని జిపి.సమీర (ఫస్ట్,) మాచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జిఎస్‌వి.మణికంఠ (సెకండ్), టేకి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని జివి.కనకదుర్గ (థర్డ్) సాధించినట్టు తెలిపారు.

అంబాజీపేటలో 87 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 434 మంది పరీక్షలు రాయగా 376 మంది ఉత్తీర్ణతతో 87 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ తెలిపారు. వారిలో 277 మంది ప్రథమ శ్రేణిలో, 70 మంది ద్వితీయ, 29 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారన్నారు. తొండవరం హైస్కూల్ విద్యార్థులు వాకపల్లి భవ్యశ్రీ 567, పేరాబత్తుల ప్రశాంతి 565, మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారన్నారు. అంబాజీపేట హైస్కూల్ నుంచి కోలా వరలక్ష్మి 558 మార్కులతో మండల తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

కొత్తపేటలో 79 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కొత్తపేట

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. చప్పిడివారి పాలెం హైస్కూల్‌కు చెందిన ఎన్.నవనీత్ 593 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో, ప్రైవేట్ పాఠశాలలో 590 మార్కులతో భాష్యం విద్యార్థిని జికెఎస్.వర్ధిని ద్వితీయ స్థానంలో, లంక జాహ్నవి ప్రియ భవాని (సిద్ధార్థ) 583 మార్కులతో ఋతీయ స్థానంలో నిలిచారని ఎంఇఒ ఎం.హరిప్రసాద్, కె.లీలావతి తెలిపారు.

పది ఫలితాల్లో కె.గంగవరం ఫస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పదో తరగతి ఫలితాల్లో కె.గంగవరంవరం హైస్కూల్‌కు చెందిన ఓరుగంటి నాగమణి 575 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచినట్టు ఎంఇఒ ఎ.నాగరాజు తెలిపారు. దంగేరుకు చెందిన ఇసుక పూడి హేమశ్రీ ద్వితీయ స్థానం సాధించింది. తతీయ స్థానంలో పామర్రు సత్యవాడ విద్యార్థులు నిలిచారు.

పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కోనసీమ జిల్లావ్యాప్తంగా బాలికల హవా కొనసాగింది. జిల్లాలో మొత్తం 18,787 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వీరిలో 17,262 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 15,25 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని డిఇఒ ఎం.కమల కుమారి తెలిపారు. జిల్లావ్యాప్తంగా బాలురు 9,471 మంది పరీక్షకు హాజరు కాగా 8,551మంది ఉత్తీర్ణత సాధించారు జిల్లావ్యాప్తంగా బాలికలు 9,317 మంది పరీక్ష కు హాజరు కాగా 8,711 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 91.88 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 153 పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. విద్యార్థులను డిఇఒ అభినందించారు.

ఆలమూరులో 99 శాతం ఉత్తీర్ణత

శ్రీలలిత మానస

సాయి శిరీష

తమ్మన లోహిత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో 7 ప్రభుత్వ, 4 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా ప్రభుత్వ పాఠశాలలో 85 శాతం, ప్రైవేట్ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించారని బాలికలే పైచేయిగా నిలిచారని ఎంఇఒ-2 పి.వి.సుబ్బరాజు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు తమ్మన లోహిత, చోడపునీడి ఉమా సాయి శిరీష, మూలస్థానం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల్లో ఒకరు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ 577 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాలలో శ్రీ షిర్డీ సాయి విద్యా నికేతన్ హైస్కూల్ విద్యార్థి 586 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఆలమూరు శ్రీ సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థిని చిలకమర్తి శ్రీలలిత మానస 582 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో నిలిచిందని, 62 మంది పది పరీక్షలకు హాజరు కాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ఆ స్కూల్ అధినేత కె.ముల్లారావు తెలిపారు. వీరికి ఎంఇఒ సుబ్బరాజు అభినందనలు తెలిపారు.

మోడరన్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

టెన్త్ క్లాస్ ఫలితాల్లో మోడరన్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని అధినేత జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ 581 మార్కులతో పి.జ్యోతిక, 577 మార్కులతో ఎన్ఎస్‌విఎస్. హర్షిత, 576 మార్కులతో ఆర్.సత్యశ్రీ స్కూల్ టాపర్స్‌గా నిలిచారని పేర్కొన్నారు. 71 ఫస్ట్ క్లాసులు, 10 సెకండ్ క్లాసులు, 3 థర్డ్ క్లాసులు సాధించి మంచి ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. మోడరన్ హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ.. తమ విద్యార్థులుఉత్తమ మార్కులు పొందడం అభినందనీయం అన్నారు. విజేతలను హెచ్.ఎం.ముత్యాల చిట్టిబాబు, హైస్కూల్ స్టాఫ్ అభినందించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ఆద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించడంతో పాటు 597 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌తో పాటు జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు 145 మంది పరీక్షకు హాజరు కాగా 145 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని హర్ష్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌ఛార్జి నరేష్, డీన్ అరుణ్, సి ఇన్‌ఛార్జి సతీష్ పాల్గొన్నారు.

పాలగుమ్మి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

చిరతపూడి రాజేష్

ప్రజాశక్తి అమలాపురం రూరల్

మండలంలోని పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆరుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. చిరతపుడి రాజేష్ 553 మార్కులతో పాఠశాల మొదటి స్థానం సాధించాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి రాజేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పి.గన్నవరంలో 657 మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పి.గన్నవరం

పి.గన్నవరం మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలకు గాను 767 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 657 మంది ఉత్తీర్ణులయ్యారని, నాలుగు ప్రైవేటు పాఠశాలల నుంచి 59 మంది పరీక్షలు రాయిగా 59 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ కోన హెలీనా తెలిపారు. మానేపల్లి బాలికల హైస్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించగా ఇదే స్కూల్‌కు చెందిన యెల్లమెల్లి భాగ్యలత 575 మార్కులు, సిహెచ్‌వి.నాగరాణి 575, భాగ్యలత 575 మార్కులు, నాగరాణి 575 మార్కులతో తతీయ, పి.వర్ణిక 571 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. పి.గన్నవరం హైస్కూల్‌కు చెందిన గిడుగు కావ్యశ్రీ 579 మార్కులు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ప్రైవేటు స్కూల్స్ సంబంధించి 576, ఎన్.అబూత్ 772 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు.

పది ఫలితాల్లో ఎంపిఎస్ హవా

శివ సూర్యచరణ్

ప్రజాశక్తి-మండపేట

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండపేటలోని ఎంపిఎస్ స్కూల్ విద్యార్థి డి.శివ సూర్య చరణ్ 592 మార్కులతో టౌన్ 3వ ర్యాంకు, జిల్లా 5వ ర్యాంకు, స్టేట్ 6వ ర్యాంకు సాధించాడు. జి.సాహిత్య సిరి, జి.గోవర్ధిని, నాగ శ్రీదుర్గ, వై.రాహుల్ 590 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. వీరిని కాలేజ్ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు అభినందించారు.

రవీంద్ర స్కూల్లో నూరు శాతం ఉత్తీర్ణత

గిడుగు లక్ష్మి దీపిక

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పది ఫలితాల్లో రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం పలితాలు సాధించి సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్, సెక్రెటరీ పి.లక్ష్మీ శ్రీనివాసన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని తమ పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా నూటికి నూరు శాతం విజయం సాధించడమే కాక గిడుగు లక్ష్మీ దీపిక 588 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. అంతే కాక 17 మంది 500కు పైబడి మార్కులు సాధించి పట్టు నిలిపారన్నారు.

మామిడికుదురులో 94.5 శాతం ఉత్తీర్ణత

బొంతు హర్షిత

గిడుగు శ్రీరామ దుర్గ

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు మండలంలో 12 ప్రభుత్వ, ఐదు ప్రైవేటు పాఠశాలల నుంచి 856 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 798 మంది ఉత్తీర్ణులై 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఇఒ ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఈదరాడ, మగటపల్లి, నగరం, కరవాక హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రైవేటు స్కూల్స్ దీప్తి, సాయి దీప్తి (నగరం), ఎడ్యుకేర్ (నగరం), శ్రీ చైతన్య జయన్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. బొంతు హర్షిత మొగలికుదురు 590 మార్కులు, గిడుగు శ్రీరామ దుర్గ 590, మార్కులు (పెదపట్నం లంక) సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.

గేటు సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కాట్రేనికోన

సేవా మిత్రా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలి వేంద్రాన్ని కాట్రేనికోన ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు సోమవారం ప్రారం భించారు. కాట్రేనికోన హైస్కూల్లో 1989-90 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సేవా మిత్రా చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి తద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవి తాపం ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. సేవా మిత్రా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందిస్తున్న ట్రస్టు సభ్యులను ఎస్ఐ నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.సీతారామకృష్ణంరాజు, వెంట్రు ప్రసాద్, ఎలిపే వెంకటేశ్వరరావు, కొంకి భగవాన్, కోటిపల్లి సత్యనారాయణ, మంగం శ్యామ్ సుందర్, బీర రమణ, గుత్తాల శ్రీనివాసరావు, బొంతు శ్రీను, రాజు, తంబి పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌సి ఫలితాల్లో 83.09 శాతం ఉత్తీర్ణత

-మే 24న సప్లమెంటరీ పరీక్ష
-జిల్లా విద్యాశాఖాధికారి రమేష్

ప్రజాశక్తి - కాకినాడ

10వ తరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా విద్యార్థులు 83.09 శాతం ఉత్తీర్ణత సాధించారని డిఇఒ పిల్లి రమేష్ తెలిపారు. సోమవారం విద్యా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 10వ తరగతి పరీక్షలకు 27,671 మంది విద్యార్థులు హాజరు కాగా 22,993 మంది పాసయ్యారని వీరిలో బాలురు 10,958 మంది, బాలికల 12,035 మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పార్వతీపురం మన్యం, రెండో స్థానం శ్రీకాకుళం, మూడో స్థానం కడపకు, 26వ స్థానం సత్య సాయి జిల్లాకు దక్కిందన్నారు. కాకినాడ జిల్లా 22వ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. పరీక్ష పాస్ కాని విద్యార్థులకు మే 24న సప్లమెంటరీ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి 30 వరకు, ఆలస్య రుసుంతో మే ఒకటి నుంచి 23 వరకు ఫీజులు కట్టించుకుంటామని చెప్పారు. 83.09 శాతం ఉత్తీర్ణత సాధించిన పట్ల కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

త్రివర్ణ విద్యార్థుల ప్రతిభ

ఆదిత్య శ్రీ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెద్దబ్రహ్మదేవం గ్రామానికి చెందిన త్రివర్ణ హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేశారు. పరీక్షలకు హాజరైన 25 మంది ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ తోటకూర వెంకటేశ్వర్రావు తెలిపారు. తమ విద్యార్థి బొల్లి ఆదిత్యశ్రీ 575 మార్కులు సాధించిందని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

94.76 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 94.76 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ వివేకానంద తెలిపారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఎస్‌డివిఆర్‌ఆర్ ఎయిడెడ్ పాఠశాల, 5 ప్రయివేట్ పాఠశాలల నుంచి 630 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 593 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. గొల్లపాలెం జడ్‌పి పాఠశాలకు చెందిన విద్యార్థిని అనసూరి జయశ్రావణికి 571 మార్కులు రాగా, కాజులూరు జడ్‌పి పాఠశాల చెందిన విద్యార్థిని కోన ఉమాలలితాంబ 570 మార్కులు సాధించిందని తెలిపారు. మండేరు జడ్‌పి పాఠశాల, ఐదు ప్రయివేట్ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ప్రయివేట్ స్కూల్స్‌దే హవా

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని 589 మార్కులతో ప్రగతి పాఠశాల విద్యార్థిని కోటిపల్లి శ్యామల ప్రజ్ఞ మండలంలో ప్రథమ స్థానంలోనూ, 587 మార్కులతో విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థిని అంబటి చంద్రిక సీతామహలక్ష్మి రెండో స్థానంలో నిలిచారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జడ్‌పి ప్రాథమిక పాఠశాల వీరవరం విద్యార్థి దంత సూర్యతేజ 586 మార్కులతో ప్రథమ స్థానం, 584 మార్కులతో తామరాడ జడ్‌పి పాఠశాల విద్యార్థిని ఎల్లపు విద్యాలక్ష్మి హేమశ్రీ నిలిచారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 818 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 573 మంది ఉత్తీర్ణత సాధించగా అత్యధికంగా 100 శాతం వేలంక జడ్‌పి పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రయివేట్ పాఠశాలలో 101 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువగా 100 మంది ఉత్తీర్ణత సాధించగా, విజ్ఞాన భారతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

రౌతులపూడిలో 94 శాతం

ప్రజాశక్తి - రౌతులపూడి

10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల వ్యాప్తంగా 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ-2 గాడి కొండబాబు సోమవారం తెలిపారు. మండల ప్రథమ విజేతగా మంతిన రీస్మా 589 మార్కులు, ద్వితీయ స్థానానికి అంకంరెడ్డి మంజుసూర్య 581, తృతీయ స్థానానికి ములగపూడి గ్రామానికి చెందిన లవుడు పావనిశ్రీ 579 మార్కులు సాధించారని తెలిపారు.

శారదలో నూరు శాతం ఉత్తీర్ణత

పన్నీరు అను

అన్విష

దీపిక

ప్రజాశక్తి - అన్నవరం

ఈ ఏడాది ఎస్‌ఎస్‌సి ఫలితాల్లో అన్నవరంలోని శ్రీ శారద విద్యాలయం నూరు శాతం ఉత్తీర్ణత సాధించిందని సంస్థ ప్రతినిధి కృష్ణవర్మ తెలిపారు. తమ స్కూల్ నుంచి హాజరైన విద్యార్థుల్లో పన్నీరు అను 582 మార్కులు, యడ్ల అన్విష 580, ఎస్.దీపిక 576 మార్కులు సాధించారని చెప్పారు. 70 శాతం విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని వివరించారు. తమ విద్యాలయం నుంచి పరీక్షలు రాసిన ప్రతీ ఒక్కరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎస్‌ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

వివిఎస్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వివిఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. సోమవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన ఎస్.నవదీప్ 581 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, 580 మార్కులతో ఒ.వి.ధరణి ద్వితీయ స్థానంలోనూ, 574 మార్కులతో ఎస్.రంజన తృతీయ స్థానంలో నిలిచారని వివిఎస్ విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయులను, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 75 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - సామర్లకోట

హరిని

మౌనిక

మండల పరిధిలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 75 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేట్ పాఠశాలల్లో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారులు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్యలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 1095 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా వారిలో 822 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే ప్రయివేట్ పాఠశాలల్లో మొత్తం 495 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 469 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల్లో పవర జడ్‌పి హైస్కూల్, పెద్ద బ్రహ్మదేవం త్రివర్ణ హైస్కూల్, వేట్లపాలెం ది ఆరిజన్ హై స్కూల్, మాధవపట్నం రాయల్ హైస్కూల్, సామర్లకోట మేరీ ఇమ్మాకులేట్ హైస్కూల్, ప్రతిభ హైస్కూల్, సాయి గౌతమ్ హైస్కూల్, ఎస్‌వి హెచ్‌ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కాగా ప్రభుత్వ పాఠశాలలో సామర్లకోట మున్సిపల్ హైస్కూల్ ఆదిరాంపురంకు చెందిన పుప్పాల హరిణి 579 మార్కులు, వేట్లపాలెం జడ్‌పి హైస్కూల్ కట్ట మౌనిక 578, సూరంపూడి విజయ 578, ఉండూరు జడ్‌పి హైస్కూల్ రాసపల్లి విజయలక్ష్మి 577, సామర్లకోట జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ కర్రీ తేజస్విని 575 మార్కులు సాధించారని వారు తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో వేట్లపాలెం బి ఆర్జన్ హైస్కూల్ విద్యార్థిని ఏ ప్రవల్లిక 584, వెరీ మచ్ లైట్ హైస్కూల్ విద్యార్థి ఫలక్ జైన్ 584, సాయి గౌతమ్ హైస్కూల్ విద్యార్థి ఎం.యజ్ఞశృతి 584, సామర్లకోట ప్రతిభ పాఠశాలకు చెందిన విద్యార్థులు జివిఎస్‌టి.అజయ్ 582, కె.మోహన్నాథ్ 582 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు చెప్పారు.

ప్రథమ స్థానం మాధురి స్కూలు సొంతం

సత్యనారాయణ

వాసవి

సరస్వతి దుర్గాదేవి

ప్రజాశక్తి - శంఖవరం

10వ తరగతి ఫలితాల్లో మండలంలోని కత్తిపూడికి చెందిన మాధురి స్కూలు మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. సోమవారం స్కూలు యాజమాన్యం స్కూలు యొక్క ఫలితాల వివరాలను వెల్లడించారు. తమ స్కూల్ నుంచి 40 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 28 విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారని తెలిపారు. మండల స్థాయి, స్కూలు ప్రథమ స్థానంలో కెవివి.సత్యనారాయణ 590 సాధించాడని తెలిపారు. అలాగే పడాల వాసవి 581 స్కూలు ద్వితీయ, గౌతు సరస్వతి దుర్గాదేవి 577 తృతీయ స్థానంలో నిలిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ కడారి తమ్మయ్య నాయుడు తెలిపారు.

కరపలో 96.8 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కరప

మండలంలో 10వ తరగతి విద్యార్థి పరీక్ష ఫలితాలలో 96.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ పి.సత్యనారాయణ తెలిపారు. విజ్ఞాన్ జ్యోతి ప్రయివేట్ పాఠశాలకు చెందిన గుడాల లక్ష్మిసిరి 586 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, కరప జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని బి.సరిష్మ 580 మార్కులు సాధించింది. ప్రయివేట్ పాఠశాల విజ్ఞాన్ జ్యోతి విద్యార్థిని జె. కమలాదేవి 580 మార్కులు సాధించిందని తెలిపారు. 9 ప్రభుత్వ పాఠశాలు, బిసి హాస్టల్, రెండు ప్రయివేటు పాఠశాలలో సంబంధించి 919 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 883 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కూరాడ, వేలంగి, వేములవాడ జడ్‌పి హైస్కూల్లో, కరప బిసి హాస్టల్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

తులసి ప్రియ

లోకేష్‌కుమార్

సాహితి

శ్రీవిద్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

10వ తరగతి ఫలితాల్లో ఏలేశ్వరం శ్రీవిద్య విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ కరస్పాండెంట్ టివి.నాయుడు ప్రిన్సిపల్ టి.దమయంతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. తమ పాఠశాల నుంచి జి తులసిప్రియ 587, ఎ.లోకేష్ కుమార్ 581, కె.సాహితి 572లతోపాటు మరో 31 మంది 500 దాటి మార్కులు సాధించగా అందులో 18 మంది 550 దాటి మార్కులు సాధించడం గర్వ కారణం అన్నారు.



కీర్తిక

లాస్య

అలేఖ్య

శ్రీ అగస్త్య విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - కాకినాడ

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ అగస్త్య స్కూల్ విజయకేతనం ఎగురవేసినట్లు శ్రీ అగస్త్య విద్యా సంస్థల ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు(డిఎన్ఆర్) తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విజెఎస్. కీర్తిక 600 మార్కులకు 589 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని, ఎస్.లాస్య 587 మార్కులు, జి.అలేఖ్య 580, కెవి.స్వప్నిక 576, సిహెచ్.శ్వేత హన్సిక 575, ఎ.నందసాయిరెడ్డి 573, కె. ఆష్లేద 567, ఎస్.మనస్విని 565, ఎ.శ్రీదర్శిత్ 562, జెబి.శశాంత్ రెడ్డి 562, ఎం.కారుణ్య శ్రీవల్లి 562, సిహెచ్‌విఎస్.సాయినందీప్ 561, కెఎస్ఎన్.మణివర్మ 560 మార్కులు సాధించారన్నారు. శ్రీ అగస్త్య స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారకులైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. స్కూలు నుంచి పరీక్షకు హాజరైన మొత్తం 60మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ముగ్గురు విద్యార్థులు 580 మార్కులకు పైగా సాధించారని, మ్యాథ్స్‌లో 100కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు 9 మంది కాగా, తెలుగులో నలుగురు, సైన్స్ ముగ్గురు, సోషల్‌లో ఒకరు 100కి 100 మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపల్ కెఎస్.బాబు హర్షం వ్యక్తం చేశారు.

97.22 శాతం మంది ఉత్తీర్ణత

ప్రజాశక్తి - పెద్దాపురం

చెన్నకేశవరాజు

స్థానిక సుధా కాలనీలోని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో 97.22 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఎర్నెస్ట్ సికెపి తెలిపారు. 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో 32 మంది ఫస్ట్ క్లాస్‌లో, ఇద్దరు సెకండ్ క్లాస్‌లో, ఒకరు థర్డ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ పాఠశాల విద్యార్థి దశరథ చెన్నకేశవరాజు అందరికంటే అధికంగా 557 మార్కులు సాధించాడన్నారు.

గండేపల్లిలో 75 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - గండేపల్లి

10వ తరగతి ఫలితాల్లో మండల వ్యాప్తంగా 75 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు. మండలంలో మొత్తం 529 విద్యార్థులు హాజరుకాగా 401 మంది ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు. జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో 72 శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలల్లో 92 వాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందన్నారు. మండల ప్రథమ స్థానంలో బివిఎస్‌వి సత్య శ్రీ 577 మార్కులు సాధించగా, గండేపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి 570 మార్కులతో ద్వితీయ, వై.సిద్ధార్థ 568 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు.

యానాంలో 89.83 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - యానాం

10వ తరగతి పరీక్షా ఫలితాలలో యానాంలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 89.83 ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణప్రవీణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంజిజి ఉన్నత పాఠశాల 82.35 శాతం, ఆర్‌జి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల 90.74 శాతం, కెఎన్‌జి ఉన్నత పాఠశాల 95.65 శాతం, డాక్టర్ కెఆర్‌ఎన్ ఉన్నత పాఠశాల 96.30 శాతం, పిజెఎన్ ఉన్నత పాఠశాల 81.82 శాతం, ఎస్‌కెఎస్‌పి విఆర్‌ఎన్ పాఠశాల 81.48, డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ఉన్నత పాఠశాల నూరు శాతం, పెరుంతవార్ కామరాజ్ నాడర్ ఉన్నత పాఠశాల 89.13 ఉత్తీర్ణత సాధించాయి. అలాగే యానాంలోని ఆయా ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి 99.26 శాతం ఉత్తీర్ణత సాధించాయి. శారదా విద్యా నికేతన్ పాఠశాల, సాయి విద్యా నికేతన్, యానాం పబ్లిక్ పాఠశాల, నారాయణ, వివేకానంద, నల్లం రెసిడెన్షియల్, శ్రీ చైతన్య పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. రీజన్సీ పాఠశాల 98.53 శాతం, డ్రీమ్స్ పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు కలిపి 94.87 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

తాళ్లరేవులో 85 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండల పరిధిలో 1245 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 1056 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తీర్ణ శాతం 84.82 శాతంగా ఉంది. బాలురులు 80.72 శాతం, బాలికలు 88.47 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. ఆంగ్ల మాధ్యమంలో 93.06 శాతం, తెలుగు మాధ్యమం లో 66.82 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. మూడు ప్రభుత్వ పాఠశాలలు, 5 ప్రయివేట్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండల స్థాయిలో పి.తనుశ్రీ(శ్రీ చైతన్య) 595, ఎంఎస్ఎస్. వాత్సాయని(శ్రీ చైతన్య) 594, లిపీక పటేల్(నల్లమ్) 592 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో జడ్‌పి ఉన్నత పాఠశాల ఇంజరం బి.ఉష ఐశ్వర్యకు 583, జడ్‌పి ఉన్నత పాఠశాల చిన బొడ్డు వెంకటాయ పాలెంకు 582 మార్కులు సాధించారని ఎంఇఒలు మంగాయమ్మ, ఉష తెలిపారు.

నరేన్ స్కూల్ విజయ కేతనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక నరేష్ మోడల్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు కరస్పాండెంట్ దాసరి శ్రీనివాసరావు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు పి.దివ్య 561/600, ఎన్ జాస్మిన్ 555/600, ఎ.రోహిణి 546/600, బి.జస్వంత్ 545/600 సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. 50 శాతం పైగా విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారని తెలిపారు. వారిని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు.

కెజిబివిలో 89 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - శంఖవరం

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు 89 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ బాలామణి తెలిపారు తమ స్కూల్ నుంచి 38 విద్యార్థినులు హాజరయ్యారని, వీరిలో 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వీరిలో కె.నవ్యశ్రీ 533, టి. తనూజ 531, జి.దివ్య 519 ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని తలెఇపారు.

ఎండపల్లి పాఠశాలకు మొదటి స్థానం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎండపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గ్రంధి వెంకటపవన్‌కు మండల స్థాయిలో 581 మార్కులు సాధించినట్లు ఎంఇఒ వేణుగోపాల్ సోమవారం తెలిపారు ప్రయివేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా పని చేస్తున్నాయని అన్నారు. ఇటీవల నిర్వహించిన 10వ తరగతి పరీక్షలకు 902 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 677 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొత్తం 75 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు అయిందని తెలిపారు.

సూర్య స్కూల్ సంచలనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం సూర్య విద్యాసంస్థల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులై మండలంలో ముందంజలో ఉన్నారని సంస్థల కన్వీనర్ కెవివి సత్య నారాయణ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని సాయి దీపిక 588, సంధ్య 585, సాయి ప్రవీణ్ 587. కార్తీక్ 585 సంధ్య 585, అమృతవాణి 581సాధించటంతోపాటు 500 మార్కులు దాటిన విద్యార్థులు అధికంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

చలివేంద్రాల ఏర్పాటు అవసరం

ప్రజాశక్తి- సామర్లకోట

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్

పెరుగుతున్న వేసవి ఎండల ఉష్ణోగ్రతల నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాల ఏర్పాటు అవసర మని, అందుకు దాతలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు పిలుపునిచ్చారు. సామర్లకోట -పెద్దాపురం రోడ్లో అంబటి సుబ్బన్న ఆయిల్ కంపెనీ వద్ద కీర్తిశేషులు సింగవరపు హరి నాధరావు జ్ఞాపకార్థం సింగవరపు సాయి బాబా సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సింగవరపు సాయిబాబా సోదరులను అభినందించారు. పెరుగుతున్న ఎండలకు అనుగుణంగా మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. తొలుత మజ్జిగ చలివేంద్రం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి అనంతరం మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంబటి సుబ్బన్న ఆయిల్ కంపెనీ ప్రతినిధులు సింగవరపు సాయి బాబు, తులసీధర్ రావు, సాంబశివరావు, సత్యనా రాయణ సోదరులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కర్రీ ఆదినారాయణ రెడ్డి, నేతి వీరభద్ర, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాపుగంటి పైడిరత్నం పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న దాడి బేబి

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ఉత్సవంలో అన్ని కార్మిక సంఘాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. సోమవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ గతంలో అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న అనేక కార్మిక హక్కులు నేడు కాల రాయబడుతున్నాయన్నారు. ఈ తరుణంలో వీటి పరిరక్షణ కోసం అన్ని విభాగాల కార్మికులు మేడే ఉత్సవాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ఆమోదించిన కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, పరిశ్రమలలో కార్మికులు ప్రమాదా లకు గురికాకుండా రక్షణ ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు దాడి బేబీ, టిఎల్. పద్మావతి, ఎస్.స్నేహ లత, నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, నీలం శ్రీను, గూనూరు వెంకటరమణ, కరణం అప్పన్న పాల్గొన్నారు.

నెహ్రూ, రాజప్పలకు బిఫాం అందించిన బాబు

ప్రజాశక్తి - జగ్గంపేట

బి ఫాంలను అందుకుంటున్న నెహ్రూ, రాజప్ప

టిడిపి జగ్గంపేట నియోజకవర్గం అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బి-ఫారం అందించారు. మండల కేంద్రమైన జగ్గంపేటలో సోమవారం జరిగిన ప్రజా గళం ముగింపు తర్వాత హెలిప్యాడ్‌కు వద్దకు చేరుకున్న చంద్రబాబు జ్యోతుల నెహ్రూతోపాటు, పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్పలకు బి ఫామ్‌లు అందించారు.

ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

ప్రజాశక్తి - అన్నవరం

రత్నగిరి కొండపైన సత్యదేవుని నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం స్వామివారి ఆవరణలో నెల్లూరుకు చెందిన దాత అశోక్ రెడ్డి సహకారంతో టేకుతో తయారు చేసిన ధ్వజస్తంభాన్ని రాష్ట్ర దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ, ఇఒ కె.రామచంద్ర మోహన్, ఛైర్మన్ ఐవి.రోహిత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా ఈ ధ్వజ స్తంభానికి దేవస్థానం అర్చకులు వేద పండితులు సంప్రదాయ రీతిలో వైదిక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

చిన్నారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి

మండలంలోని సుంకరపాలెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు సోమవారం పలు రంగాల్లో ప్రతిభను ప్రదర్శించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో 4 సంవత్సరాల చిన్నారి డి.మీనాక్షి 50 సంస్కృత శ్లోకాలు అనర్గళంగా చెప్పి అబ్బురపరిచింది. ఎల్‌కెజి విద్యార్థినీలు కెవిబి శ్రీ సర్వగాయత్రి, డి.సహవి దేశంలోని అన్ని రాష్ట్రాలు, వాటి రాజధానులు, వి.మహిమా బాయి అనే మూడున్నర సంవత్సరాల చిన్నారి ప్రతిష్టాత్మకమైన కెమిస్ట్రీలో నిష్ణాతులకు సమానంగా పిరియాడిక్ టేబుల్ (ఆవర్తన పట్టిక) లో ఉన్న మొత్తం 118 మూలకాలు చెప్పి ఆశ్చర్య పరిచింది. కె రితిక, ఎల్‌కెజి విద్యార్థినులు జయసాన్విత 100 జికె ప్రశ్నలు, పి.అభిరామి సహస్ర వాల్మీకి రామాయణం గ్రంథంపై విశేష పరిజ్ఞానంతో ఏ కోణంలో ప్రశ్నిస్తున్న విశేష పురాణ ప్రతిభను కనబరిచి అబ్బురపరిచింది. యుకెజి విద్యార్థిని ఎం.శివకృత్య తెలుగులో విభిన్న సుభాషితాలు 50కి పైగా, జె.ప్రాన్వి నందన వందకు పైగా దేశాలు వాటి రాజధానులు, విఎస్ఎస్.శ్రియాన్ వందకు పైగా కరెంట్ ఎఫైర్స్, ఎం.కౌశిక్ దేశాలు -కరెన్సీ, బిఎస్ లాలిత్య సుభాషితాలు, ఎ.సహస్ర వేమన పద్యాలు, జె.సహస్ర జీవ శాస్త్రంలో 50 జంతువులు వాటి బాల్య దశ, కె.హన్విత పూర్వ, ప్రస్తుత మంత్రుల పేర్లను అవలీలగా చెప్పింది. వీరి ప్రతిభ పాఠవాలు ఇలా ఉండగా 10 సంవత్సరాలలోపు ఉన్న 5వ తరగతిలోపు విద్యార్థులు గణిత శాస్త్రంలో 100 టేబుల్స్ అవలీలగా అత్యధిక ప్రతిభ కన బరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డివివి.విజయ లక్ష్మి చిన్నారులను అభినందించారు.

మూడోసారి విజయంపై రాజప్ప ధీమా

ప్రజాశక్తి - పెద్దాపురం

మీడియాతో మాట్లాడుతున్న చినరాజప్ప

పెద్దాపురం నియోజవర్గంలో ముచ్చటగా మూడోసారి తనదే విజయ మని సిట్టింగ్ ఎంఎల్ఎ, టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ధీమాను వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబుతో కలిసి ఆయన మాట్లా డారు. 2014-19లో మొదటిసారి ఎంఎల్ఎగా చేసిన అభివృద్ధి తనకు విజయాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా సూపర్ ఎంఎల్ఎగా వ్యవహరించిన వైసిపి ఇన్ ఛార్జ్ దవులూరి దొరబాబు నియోజక వర్గంలో ఒక పైసా అభివృద్ధి కూడా చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. పైగా ప్రజా సమస్యలపై ప్రశ్నించిన తనపై అక్రమంగా పోలీసులతో 17 కేసులు పెట్టించారని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడుతూ అందరి సమన్వయంతో రాజప్ప విజయానికి కృషి చేస్తామని అన్నారు. ఈ నెల 27న పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నియోజక వర్గంలో ఉంటుందన్నారు. నామినేషన్ ప్రభంజనం చూస్తే రాజప్పకు లక్షకుపైగా ఓట్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, సామర్లకోట పట్టణ టిడిపి అధ్యక్షులు ఆడబాల కుమారస్వామి, నాయకులు బడుగు శ్రీకాంత్, పాలకుర్తి శ్రీనివాసా చార్యులు చౌదరి, గుమ్మల్ల రామకృష్ణ, కంటే బాబు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ ఎంపిటిసి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ చిన్నబొడ్డు వెంకటాయపాలెంకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు వైదాడి శ్రీనివాస్, మరో నలుగురు గ్రామ పెద్దలు టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి మండల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి టిడిపి నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సభ్యుడు శ్రీనివాస్, గ్రామ పెద్దలు చెక్క కృష్ణ, పెసింగి ఈశ్వరరావు మాట్లాడారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామినేషన్, ఉప్పాడలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఎండపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు మురళిశెట్టి సునీల్‌కుమార్, మచ్చా అప్పాజీ, తలంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడారు. పిఠాపురంలో జరుగుతున్న పవన్ కళ్యాణ్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేడు కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ నామినేషన్

ప్రజాశక్తి - జగ్గంపేట

ఈనెల 23న కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం అభ్యర్థి మరోతి శివగణేష్ నామినేషన్ వేయనున్నారు. మంగళవారం ఉదయం 10.40 గంటలకు స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్ద నామినేషన్ పత్రంపై సంతకాలు చేసిన అనంతరం ఆర్ఒ కార్యాలయంలో నామినేషన్ వేస్తారు.

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ విస్తృత ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకిక వాద వామపక్ష భావాలు కలిగిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి విభజన అంశాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే నిరుపేద రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ, ఉపాధి హామీ కూలీలకు రూ.400 కూలిని పెంపుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను, ఓబిసి కోఆర్డినేటర్ కొల్లు వీరగణేష్, జిల్లా ఎస్‌సి సెల్ ఛైర్మన్ మొయ్యేటి సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

24న టిడిపి అభ్యర్థి బండారు నామినేషన్

ప్రజాశక్తి - ఆలమూరు

టిడిపి కొత్తపేట అభ్యర్థి బండారు సత్యానందరావు ఈ నెల 24 నామినేషన్ దాఖలు చేయుచున్నారని ఉమ్మడి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 09:00 గంటలకు వాడపాలెం బండారు నివాసం నుంచి పెద్ద ఎత్తున పాదయాత్రతో బయల్దేరి కొత్తపేట ఆర్ఒడిఒ కార్యాలయానికి చేరుకుని పొత్తులో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడిగా బలపరిచిన టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నియోజకవర్గ ప్రజలందరూ హాజరై ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. నామినేషన్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి తెలిపారు.

నేడు జనసేన అభ్యర్థి గిడ్డి నామినేషన్

ప్రజాశక్తి - పి.గన్నవరం

జనసేన పార్టీ పి.గన్నవరం అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. జి.పెదపూడి గ్రామం నుండి ఉదయం 8 గంటలకు ఊడుమూడి, బెల్లంపూడి, వైవి.పాలెం, పి.గన్నవరం పోలీస్ స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించనున్నారని నాయకులు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, మూడు పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అందరూ జనబలంతో విజయవంతం చేయాలని గిడ్డి కోరారు. తనకు ఉమ్మడి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థిగా అవకాశం కల్పించి బి.ఫారం అందించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరికి ఆయన కతజ్ఞతలు తెలిపారు.

జగన్‌ను అభినందిస్తున్న కుటుంబ సభ్యులు

బాస్కెట్ జాతీయ పోటీలకు అప్పారి జగన్ ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కొంకాపల్లి జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి అప్పారి జగన్ ఇటీవల రాయవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి ఈ నెల 27న హర్యానా రాష్ట్రంలోని గురుగ్రాంలో జరగబోయే నేషనల్ పోటీలలో పాల్గొటున్నట్టు హెచ్ఎం కె.ఘన సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అప్పారి జగన్‌ను జిల్లా విద్యాశాఖ అధికారిణి కె.కమల కుమారి, అమలాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి, జి.సూర్య ప్రకాశం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంచిగంటి వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో అభినందిస్తూ, నేషనల్ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆశీర్వదించారు.

మీడియా, సోషల్ మాధ్యమాలపై నిఘా

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సామాజిక మాధ్యమాల ప్రచారాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో మీడియా సర్టిఫికేషన్ సమన్వయ కమిటీ కీలక భూమిక పోషిస్తోందన్నారు. అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల్లో వచ్చే వార్తలు, ప్రకటనలు ఇతర అంశాలపై పరిశీలన చేస్తోందన్నారు. మార్చి 16 నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులపై ఎన్నికల సంఘానికి నివేదిస్తున్నట్టు తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలకు ముందస్తుగా అభ్యర్థులు రాజకీయ పార్టీల వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు జారీ చేస్తుందన్నారు. వివిధ దినపత్రికలు, న్యూస్ ఛానల్స్, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఇతర అంశాలపై నిఘా పెట్టిందన్నారు. కమిటీకి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారన్నారు. కంట్రోల్ రూమ్‌లో టివిల్లో వస్తున్న ప్రచారాలను రికార్డ్ చేసి వాటిని ఆయన పార్టీలు అభ్యర్థులకు పంపి వివరణ కోరుతూ అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా అభ్యర్థులు తమకు ఓటు వేయాలని కోరుతూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్, వాట్సాప్, ట్విట్టర్, ఇతర ఖాతాల ద్వారా చేసుకునే ప్రచారంపై దృష్టి సారించారన్నారు. ముందుగా ఎంసిఎంసి అనుమతి తీసుకుని ప్రచారం చేసుకోవాలని, లేదంటే వాటిని ప్రచారం చేయకుండా నిలుపుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల్లో సమాచారాన్ని కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రకటనలు స్క్రోలింగ్ రూపంలో వచ్చే వార్తలపై కూడా దృష్టి సాధించిందన్నారు. వీడియో, సినిమా హాళ్లలో ప్రచారం ఈ పేపర్లు, ప్రచార రథాలు, కేబుల్ టివిల్లో స్క్రోలింగ్ ద్వారా ప్రచారం చేసుకోవాలంటే ముందుగా ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకుని

ప్రచారం నిర్వహిస్తే వాటి విలువ అభ్యర్థుల ఖర్చులో జమ చేస్తారన్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాల్లో అనుమతి లేకుండా ఎడాపెడా ప్రకటనలు, స్క్రోలింగ్, బల్క్ సంక్షిప్త వార్తలు తదితర రూపాల్లో ప్రచారం చేసుకుంటే ఈ కమిటీ గుర్తించి వాటి విలువను లెక్కించి సంబంధిత అభ్యర్థి వ్యయాల పట్టికలో నమోదు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి రూ.40 లక్షలు, ఎంపీ అభ్యర్థి రూ.95 లక్షల వరకు ఖర్చు చేయవచ్చునని, అంతకంటే ఎక్కువ ఇర్చు చేసి గెలిచినా వారి సభ్యత్వాలను రద్దు చేసే అవకాశం కేంద్ర ఎన్నికల సంఘానికి ఉంటుందన్నారు.

ఏటుగట్టు పటిష్టత కోసం రైతుల ధర్నా

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం లంక భూములకు సంబంధించి ఏటిగట్టు మార్గానికి ఇరువైపులా ఉన్న రైతులు ఎన్నో ఏళ్ల నుండి కంకర దుమ్ము, ధూళితో నిత్యం నరకం అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు ఏటుగట్టు మార్గంపై టెంట్ వేసి ధర్నా నిర్వహించారు. వందల సంఖ్యలో మట్టి, ఇటుక వంటి భారీ వాహనాల రాకపోకలను కొనసాగిస్తుండడంతో దుమ్ము పంటలపై పడుతూ దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ఇందులో భాగంగా వరి, దొండ, బీర, వంగ, పశువుల గడ్డి వంటి అనేక పంటలు పాడై రైతాంగం నష్టపోతున్నట్లు వారు ఆవేదన చెందారు. సరైన దిగుబడులు లేక నష్టాలు సవి చూస్తూన్న ఆ దుమ్ముతో ఉన్న కూరగాయలను కోసి తరలించేందుకు కూలీలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామన్నారు. ప్రస్తుతానికి సాధారణంగా నీళ్లతో మార్గాన్ని తడపాలని కోరుతూ గత వారం రోజుల నుండి మార్గాన్ని నిర్బంధించినప్పటికీ బట్టీల యాజమాన్యం, అధికారులు స్పందించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక రాత్రి సమయంలో రైతులు ఎవరూ లేకపోవడం గమనించి ఏర్పాటు చేసుకున్న టెంట్లు సైతం తొలగించి వాహనాలను తరలిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల, బట్టీ యాజమాన్యం స్పందించి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని

ఏటిగట్టుపై ధర్నా చేస్తున్న రైతులు

రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రేలంగి సత్యనారాయణ, ఎర్రంశెట్టి వీరన్న, దాసరి శ్రీనివాస్, రేలంగి శ్రీనివాస్, తోరాటి అర్జున్, ఉప్పలూరి నాగన్న, గవర నారాయణరావు, గవర గంగారావు, ఉప్పలూరి సత్యనారాయణ, తాడాల రాముడు, కోటిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ 154వ జయంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

సోవియట్ యూనియన్ సోషలిస్టు విప్లవ నాయకుడు లెనిన్ జయంతిని ద్రాక్షారామలో సోమవారం ఘనంగా నిర్వహించారు. న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ద్వారా వ్యవస్థలు అవస్థలు మారవని చెప్పారు. లెనిన్ 154వ జయంతి, సిపిఐ ఎంఎల్ విప్లవ పార్టీల ఆవిర్భావ దినం సందర్భంగా స్థానిక పరంజ్యోతి స్మారక గ్రంథాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలను కులం మతం భాష సంస్కృతి పేరుతో విభజించి దోపిడీని సుస్థిరం చేసుకునేందుకే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు కోట్లు కుమ్మరిస్తూ ఓట్లు కొంటున్నాయన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావం పెరిగిపోయి సామాన్యులకు ఎన్నికలు ఎప్పుడో దూరం అయిపోయాయన్నారు. రాజకీయ పార్టీలన్నీ పేరు మార్పుగాని ఒకే తాను గుడ్డలు అన్నారు. మోడీ మాటల్లో స్వదేశీ చేతల్లో విదేశీ మంత్రం జపిస్తూ భారత ప్రజలను మత ప్రాతపదికన చీల్చుతూ రాజ్యాంగంలోని లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్య విలువలకు చరమగీతం పాడుతున్నారన్నారు. నేడు దేశంలో ఎన్నికలు అయిన తర్వాత అదనంగా ప్రజలకు ఒరిగేదేమీ లేదని గెలిచిన పార్టీ ప్రజలను అణచివేస్తూ కార్పొరేట్ల పాదాక్రాంతం అవుతుందన్నారు. పార్టీ నాయకులు వెంటపల్లి భీమశంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింత

లెనిన్ జయంతిలో మాట్లాడుతున్న నాయకులు

రాజారెడ్డి, గుబ్బల శ్రీను, వెంటపల్లి రామకృష్ణ, చల్లపూడి పట్టాభి రామయ్య, వెలుగారపు సత్యనారాయణ, దడాల సత్యనారాయణ, గుర్రాల సత్యవేణి, పడమట రాజేశ్వరి, తనికెళ్ల సూరిబాబు, ఇంజే రాజేంద్రప్రసాద్, పి.బాబేలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన యువకులు, నాయకులు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-రాజోలు

శివకోడు కందికట్ల వారి గ్రూపు, 18 ఎకరాల కాలనీకి చెందిన 30 మంది యువకులు సర్పంచ్ నక్కా రామారావు అధ్యక్షతన సోమవారం వైసిపిలో చేరారు. వీరికి వైసిపి అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పార్లమెంట్ అభ్యర్థిగా రాపాక వరప్రసాద్‌ను ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో వైఎస్.జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందికట్ల వారి గ్రూపు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చింతా ప్రసాద్, చింతా శ్రీనివాస్, రావి విజయ్, తాడి సూరిబాబు, దాకే చంద్రశేఖర్, బొంతు చందు, కందికట్ల శ్యామరాజు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట గ్రామం పనసలదొడ్డికి చెందిన పలువురు కొత్త ఓటర్లు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, కొప్పిశెట్టి వారి వీధి, పనసలదొడ్డి, పెదమెరక నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

వైసిపి రైతు విభాగం కార్యదర్శిగా బాలయ్య

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి రైతు విభాగం రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉప్పలగుప్తంకు చెందిన రైతు నాయకుడు చిక్కం బాలసుబ్రమణ్యం (బాలయ్య) నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం బాలయ్యకు నియామక పత్రాలు అందాయి. ప్రస్తుతం బాలయ్య వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షునిగా ఉన్నారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఈ పదవి ద్వారా మరిన్ని సేవలు అందిస్తానన్నారు. బాలయ్య నియామకం పట్ల ఎంపిపి దంగేటి అచ్యుత జానకి రాంబాబు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, జిన్నూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ మోటూరి సాయి, మండల చైర్మన్ మానే శ్రీను హర్షం వ్యక్తం చేశారు.

చిక్కం బాలయ్య

బైక్ ర్యాలీలో తమ్మన శ్రీనివాస్

జగ్గిరెడ్డి నామినేషన్‌కు తరలిన శ్రేణులు

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి కొత్తపేట ఎంఎల్ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వైసిపి శ్రేణులు సోమవారం పెద్ద ఎత్తున హాజరయ్యాయి. ఉదయం 09:00 గంటలకు రావులపాలెం పార్టీ కార్యాలయం వద్దకు వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయల్దేరి వెళ్లారు.

నామినేషన్ల కోలాహలం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల కోలాహలం నెలకొంది. పలువురు ప్రముఖులు సోమవారం నామినేషన్లను వేశారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ర్యాలీలు, బాణ సంచా కాల్పులతో నియోజకవర్గాల్లో సందడి నెలకొంది.

పది ఫలితాల్లో తిరుమల విజయభేరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పదో తరగతి ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. కె.రఘువీర్ 595, కె.సుప్రియ 595, ఎపిఆర్.సాయిశ్రీలత, బి.లలితరాణి, కె.సత్యభాస్కర్ 594 మార్కులు, టి. ప్రీతిశరణ్య, ఎం.ఇబ్రహీమ్ 593 మార్కులు, కె.ఆశ్రిత, ఎంవిఎల్ఎ.వాత్సల్య, ఎం.గ్రీష్మశ్రీ, బియు.ప్రసాద్, పి.శ్రీతుల్య, జెవిఎన్.సత్య సాయిదత్త, వై.తేజశ్వి, ఎస్.రంజిత్‌కుమార్ 592 మార్కులు, వై.కృష్ణచైతన్య, ఎల్.వైష్ణవి, సిహెచ్.లోక్‌ప్రకాష్, ఎస్‌విఎస్.శ్రీధర్, డి.చిన్మయి 591 మార్కులు సాధించారన్నారు. 590 పైన 34 మంది విద్యార్థులు, 580 పైన 223 మంది విద్యార్థులు, 570 పైన 451 మంది విద్యార్థులు, 560 పైన 642 మంది విద్యార్థులు, 550 పైన 779 మంది విద్యార్థులు, 500 పైన 1,108 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను డైరెక్టర్ నున్న సరోజినీదేవి, అకడమిక్ డైరక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

ప్రచారం నిర్వహిస్తున్న ముళ్లపూడి బాపిరాజు

ముళ్లపూడి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలో కూటమి బలపర్చిన టిడిపి అభ్యర్థి మద్దిపాటిని గెలిపించాలంటూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్‌పి మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. సోమవారం మండలంలోని కృష్ణమ్మ గూడెం నబి పేట గ్రామాల్లో గోపాలపురం అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాబోతుందన్నారు. పేదల అభ్యున్నతకి నాంది పలక బోతుందన్నారు. పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచుకుంటున్న జగన్ ప్రభుత్వాన్ని మే 13న ఇంటికి పంపించాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు కార్పొరేషన్లను పునరుద్ధరిస్తామన్నారు. అట్టడుగు అణగారిన వర్గాల అభ్యున్నతికి కషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి రతీష్. యలమాటి శ్రీనివాసరావు. యద్దనపూడి బ్రహ్మ రాజు, జమ్ముల వీరవెంకటసతీష్., బొట్టా రాము. నాగన బోయిన కాశి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు అందిస్తున్న గిడుగు రుద్రరాజు

కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు నామినేషన్

రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజక వర్గం స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె.మాధవీలతకు నామినేషన్ పత్రాలను అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు ఉన్నారు. అలాగే రాజమహేంద్రవరం రూరల్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధర్ నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఆర్‌ఒ తేజ్‌భరత్‌కు అందించారు.

రాజోలులో ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న గొల్లపల్లి

గొల్లపల్లి నామినేష్ దాఖలు

రాజోలు : రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయనర వైసిపి శ్రేణులతో కలిసి మలికిపురం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రాద్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ జగన్ అండతో తాను ఎంఎల్ఎగా గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు బొంతు రాజేశ్వరరావు, కెఎస్ఎన్.రాజు, జంపన బుజ్జిరాజు, గొల్లపల్లి శ్రీధర్, రాపాక వెంకటరామ్, మంగెన సింహాద్రి, కొల్లాబత్తుల కుమార్ పాల్గొన్నారు

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న విప్పర్తి

పి.గన్నవరం నుంచి విప్పర్తి నామినేషన్

పి.గన్నవరం : పి.గన్నవరం అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా విప్పర్తి వేణుగోపాలరావు నామినేషన్ వేశారు. తొలుత పి.గన్నవరంలో వైసిపి కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 11 గంటలకు బి.ఫామ్‌తో పాటూ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీరామచంద్రమూర్తికి సమర్పించారు. అలాగే విప్పర్తి తనయుడు విప్పర్తి రామ్మోహనరావు(బాబి) నామినేషన్ వేశాడు. విప్పర్తి వేణుగోపాలరావు విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పేదలకు చేరువలో సంక్షేమ పథకాలు అందించిన వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరిదేవి, జడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, కె.అంజిబాబు, గన్నవరపు శ్రీనివాస్, నాయకులు మంతెన రవిరాజు, నేలపూడి స్టాలిన్‌బాబు, నాలుగు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న చినరాజప్ప

అట్టహాసంగా చినరాజప్ప నామినేషన్

సామర్లకోట : పెద్దాపురం నియోజవర్గం టిడిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప నామినేషన్ దాఖలు చేశారు. తొలుత అచ్చంపేటలో ఎంఎల్ఎ స్వగృహం నుంచి ఎంఎల్ఎ చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకటరమణలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంరం పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావుకు నామినేషన్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి రాజా సూరిబాబురాజు, టిడిపి జిల్లా నాయకుడు గుమ్మల్ల రామకృష్ణ, వాలు తిమ్మాపురం సర్పంచ్ సాల్మన్ రాజు, జనసేన జిల్లా యువ నాయకులు బిక్కిన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న గీత

పిఠాపురం నుంచి వంగా గీత నామినేషన్

పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా ఎంపీ వంగా గీత నామినేషన్ వేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎస్.రామసుందర్‌రెడ్డికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు. తొలుత స్థానిక రాజు గారి కోటలోని వైసిపి కార్యాలయం నుంచి ఎంఎల్ఎ పెండెం దొరబాబుతో కలిసి పాదగయ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ మద్దతుగా పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం గీత మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమమే తమను గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధ్, లీగల్ అడ్వయిజర్ డేవిడ్ శామ్యూల్, అడ్వకేట్ విజయ్, పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న గూడూరి

వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి నామినేషన్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా గూడూరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు కలెక్టరేట్‌లోని పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె.మాధవీలతకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న ద్వారంపూడి

కాకినాడలో ద్వారంపూడి నామినేషన్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నలుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆయా అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావుకు అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి(వైసిపి) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, ద్వారంపూడి మహాలక్ష్మి (వైసిపి), కాట్రు నాగబాబు (తెలుగు నవగర్జన), మడికి ప్రభాకరరావు (స్వతంత్ర)నామినేషన్ వేశారు.

ముమ్మిడివరంలో ఐదు నామినేషన్లు

ముమ్మిడివరం : సోమవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావు తెలిపారు. ముమ్మిడివరం అసెంబ్లీకి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పెమ్మాడి స్వామి, స్వతంత్ర అభ్యర్థిగా దొంగ సత్యారామ్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా వనచర్ల బాబ్జి, స్వతంత్ర అభ్యర్థిగా అంగాడి రేవతి నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి పదకొండు నామినేషన్లు వచ్చాయని ఆర్‌ఒ తెలిపారు.

రాజోలులో ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న దివ్య

అట్టహాసంగా దివ్య నామినేషన్

కోటనందూరు : తుని నియోజకవర్గ జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి యనమల దివ్య సోమవారం నామినేషన్ వేశారు. తుని నియోజకవర్గ ఎన్నికల అధికారి కెవి.రామలక్ష్మికి నామినేషన్ పత్రాలు అందించారు. తేటగుంట పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఆమె వెళ్లి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, టిడిపి నాయకులు యనమల రాజేష్, మోతుకూరి వెంకటేష్, కె.శోభారాణి ఉన్నారు.

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న కురసాల కన్నబాబు

కురసాల నామినేషన్

కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ వైసిపి అభ్యర్థిగా ఎంఎల్ఎ కురసాల కన్నబాబు నామినేషన్ వేశారు. తొలుత ఆయన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, నియోజకవర్గ అభివద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, సినీ డైరెక్టర్ కురసాల కళ్యాణ్‌కృష్ణ, జడ్‌పిటిసిలు నూరుకుర్తి రామకృష్ణ(కిట్టు), యాళ్ల సుబ్బారావు, ఎంపీపీలు పెంకే శ్రీ లక్ష్మి సత్తిబాబు, గోపిశెట్టి పద్మజా బాబ్జి, కరప మండల సర్పంచుల సమైక్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగరిన్, సర్పంచ్ మరియు జేఎన్టీయూ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బెజవాడ సత్యనారాయణ తదితరులతో సర్పవరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన ఆర్‌ఒ ఇట్లా కిషోర్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు.

గోపాలపురం: గోపాలపురం అసెంబ్లీ నియోజక వర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా కత్తి శ్రీలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి కెఎల్.శివజ్యోతికి నామినేషన్ పత్రాలు అందించారు.

జనసేన అభ్యర్థిగా బత్తుల నామినేషన్

రాజానగరం : రాజానగరం నియోజకవర్గం జనసేన అభ్యర్తిగా బత్తుల బలరామకీష్ణ సోమవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణికి నామినేషన్ పత్రాను అందజేశారు. ఆయన సతీమణి బత్తుల వెంకటలక్ష్మి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తొలుత ఆయన గాదరడ, కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, రాజానగరం సాయిబాబా గుడిలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి చంద్రబాబు, తెలుగు యువత అధ్యక్షుడు కందుల రాయుడు, మాజీ ఎంపిపి బత్తుల త్రిమూర్తులు తదితరులున్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా కట్టా కృష్ణ నామినేషన్ వేశారు.

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న బలరామకృష్ణ